**INAUGURATION OF DRAVIDIAN UNIVERSITY POSTER IN INDIAN SCIENCE CONGRESS -104, TIRUPATI.**

తేది: 03.01.2017

2017 జనవరి 3 నుండి 7వ తేదీ వరకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతిలో జరుగుతున్న జాతీయ వైజ్ఞానిక సమ్మేళనం (సైన్స్ కాంగ్రెస్)లో ద్రావిడ విశ్వవిద్యాలయం పాల్గొంటోంది, ద్రావిడ విశ్వవిద్యాలయం తరపున శాస్త్ర, సాంకేతిక రంగాలకు సంబంధించిన పరిశోధనాంశాలను ప్రదర్శనకు ఉంచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ వర్సిటీలోని బయోటెక్నాలజీ, కెమెస్ట్రీ విభాగాలలో చేస్తున్న పరిశోధనలు, ఇంత వరకు సాధించిన ప్రగతిని తెలియజేసే బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ... ఇటువంటి వైజ్ఞానిక సమ్మేళనాలు భావితరాల పరిశోధకులకు కొత్త ఉత్సాహాన్ని కల్పించి మరిన్ని గొప్ప పరిశోధనాలు చేయడానికి తోడ్పతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు, డీన్ ఆచార్య సి.వరదరాజులునాయుడు, బయోటెక్నాలజీ విభాగాధిపతి డా.వల్లూరు లోకనాథం, డా.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

